క్లుప్తంగా

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



అమరులకు నివాళులర్పిస్తున్న సిబ్బంది

చెన్నూర్: పట్టణంలో అగ్నిమాపక వారోత్సవాలను ఫైర్ ఆఫీసర్ రాజేందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి నివాళులర్పించారు. అనంతరం అగ్ని ప్రమాదాలపై ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏటా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు దేశ వ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నివారణ చర్యలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉంటే ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

కల్వర్టులు తనిఖీ



ఆరెపల్లి సమీపంలో తనిఖీల్లో పోలీసులు

భీమారం: మండలంలోని ఆరెపల్లి నుంచి మద్దికల్, కొత్తపల్లి రహదారిలోని కల్వర్టులను ఆదివారం ఎస్సై రాములు నేతృత్వంలో సీఆర్పీఎఫ్ పోలీసులు తనిఖీ చేశారు. మావోయిస్టులు ఏమైనా మందుపాతరలు పెట్టారా అని పరిశీలించారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు



చండీ హోమం నిర్వహిస్తున్న భక్తులు

దండేపల్లి: మండలంలోని ద్వారక గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. ఆదివారం చండీహోమం, రాజోపచారాలు, షియాదివాసం, హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చెన్నూర్: ప్రయాణ ప్రాంగణంలో విశాఖ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు కూల్ వాటర్ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు సహీమ్ చాచు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం



నర్సయ్యను సన్మానిస్తున్న నాయకులు

జన్నారం: టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమైన చిలువేరు నర్సయ్యను ఆదివారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో సన్మానించారు. మండల వాసికి జిల్లా కమిటీలో చోటు దొరకడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ అధ్యక్షుడు రాజమౌళి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు రాజరావ్, నర్సయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వినియోగించుకోవాలి



కొత్తపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై

భీమారం: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఓటు ప్రాముఖ్యతను ఎస్సై బి.రాములు ప్రజలకు వివరించారు. స్వచ్ఛందంగా, నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సోషల్ మీడియాలో ఇష్టం వచ్చిన పోస్టులు పెట్టొద్దని కోరారు. సైబర్ నేరస్తులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.



నస్పూర్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు



భీమారం: పూలమాల వేస్తున్న దళిత సంఘాల నాయకులు



లక్సెట్టిపేట: నివాళులర్పిస్తున్న జడ్జి అసదుల్లా షరీఫ్



దండేపల్లిలో అంబేద్కర్‌కు నివాళి

ఘనంగా అంబేద్కర్ జయంతి



చెన్నూర్: పూలమాల సమర్పిస్తున్న ఎమ్మెల్యే వివేక్



బెల్లంపల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచశీల పతాకాన్ని ఆవిష్కరించారు. పలుచోట్ల రక్తదానం చేశారు. ర్యాలీలు నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజకీయ పక్షాలు, ప్రజా, దళిత, కుల సంఘాలు అట్టహాసంగా జయంతిని నిర్వహించారు. నస్పూర్‌లో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. చెన్నూర్, మందమర్రి, ఆర్కేపీ, భీమారంలో అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ మేధావి అంబేద్కర్.. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, అప్పుడే సమాజంలో మార్పు వస్తుందని దండేపల్లిలో హాజరైన ఓయూ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ సూచించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కేంద్రంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, మాల మహనాడు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి, అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేష్, మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈడీ దుర్గప్రసాద్, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రవీందర్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.నీలకంఠేశ్వర్‌రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఆర్టీసీ డీఎం రవీంద్రనాథ్, ఆర్డీవో రాములు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి పాల్గొన్నారు. లక్సెట్టిపేటలో జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్, బార్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, కోటపల్లిలో బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్, మందమర్రిలో ఏరియా జీఎం మనోహర్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావ్, బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, చెన్నూర్‌లో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్, జన్నారంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్య జాన్సన్ నాయక్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజన్న, సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్, శ్రీరాంపూర్‌లో ఎస్సీ లైజన్ అధికారి కిరణ్‌కుమార్, ఎస్సార్పీ 3 మేనేజర్ సంతోశ్‌కుమార్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, బెల్లంపల్లిలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సీ.హెచ్.దుర్గాభవానీ, నస్పూర్‌లో చైర్మన్ సురిమిల్ల వేణు, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ సతీష్, పలు రాజకీయ పార్టీల, కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్కేపీలో పంచశీల జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై



వేమనపల్లి: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మంచిర్యాలటౌన్: ఆర్డీవో కార్యాలయంలో...



మందమర్రిరూరల్: నివాళులర్పిస్తున్న జీఎం మనోహర్



మంచిర్యాలటౌన్: జెడ్పీ కార్యాలయంలో...



జన్నారం: జెండా ఎగురవేస్తున్న నాయకులు



దండేపల్లిలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ వినోద్‌కుమార్



భీమిని: జన్కాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



చెన్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో



జైపూర్‌లో శివాజీ సేన ఆధ్వర్యంలో



తాండూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



బెల్లంపల్లిరూరల్: జెండా ఎగురవేస్తున్న నాయకులు



నివాళులర్పిస్తున్న ఆర్డీవో రాములు, పక్కన తహసీల్దార్ సతీశ్



రక్తదానం చేస్తున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



మంచిర్యాలటౌన్: టీఎన్జీవోస్ జిల్లా కార్యాలయంలో...



కాసిపేట గనిపై నివాళులర్పిస్తున్న మేనేజర్ భూశంకరయ్య



కోటపల్లి: మల్లంపేటలో వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ



శ్రీరాంపూర్: నినాదాలు చేస్తున్న నాయకులు

భీమారం చేరిన బీసీ ఐక్యవేదిక ర్యాలీ

భీమారం: చట్టసభల్లో బీసీల వాటా పెరిగేందుకు బీసీలు అందరూ సమష్టిగా పోరాటం చేయాలని బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్ పేర్కొన్నారు. బీసీ ఐక్య వేదిక ర్యాలీ ఆదివారం రాత్రి భీమారం మండల కేంద్రానికి చేరింది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీరెటి రాజన్న, వేముల మల్లేశ్, నాయకులు గుడిమల్ల వెంకటేశ్, బండి శ్రీరాములు, బూర్ల శివకుమార్ ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ ఐక్యవేదిక నాయకులు

గిరిజన గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రచారం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని గిరిజన గ్రామాలైన గఢ్‌పూర్, నాగారం, ర్యాలీ గ్రామాల్లో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో నూతన అభివృద్ధికి బాటలు వేసుకుందామని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఓటర్లకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఆచరణలో సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. ప్రచారంలో ఆ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



గఢ్‌పూర్‌లో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రచారం

గ్రామాల్లో బీజేపీ ప్రచారం



దండేపల్లి: కొర్విచెల్మ ప్రచారంలో నాయకులు

దండేపల్లి: మండలంలోని కొర్విచెల్మ, ముత్యంపేట గ్రామాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఆధ్వర్యంలో మండల నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మండల నాయకులు పాల్గొన్నారు.

బీజేవైఎం మండల కార్యదర్శిగా వెంకటేశ్

దండేపల్లి: బీజేవైఎం మండల కార్యదర్శిగా మండలంలోని లక్ష్మీకాంతపూర్‌కు చెందిన జెల్లపెల్లి వెంకటేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ నియామకపత్రం అందించారు. తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన పార్టీ జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆగని పైపులైన్ లీకేజీలు



బెల్లంపల్లి: మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా కోసం అంతర్గతంగా ఏర్పాటు చేసిన పైపులైన్లు ఎక్కడికక్కడ లీకేజీ అవుతున్నాయి. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పైపులైన్లు లీకై నీరంతా రోడ్డు పాలవుతోంది. ఎండాకాలంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని పురప్రజలకు హితబోధ చేస్తున్న మున్సిపల్ అధికారులకు అంతర్గత పైపులైన్ల లీకేజీలు కనిపించకపోవడం విడ్డూరం కలిగిస్తోంది. మున్సిపాలిటీలోని బూడిదగడ్డ క్రాస్ రోడ్ నుంచి అశోక్‌నగర్ బస్తీకి వెళ్లే మార్గంలో ఆదివారం పైపులైన్ లీకేజీ జరిగి రోడ్డుపై నీరంతా మడుగు కట్టింది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, పాదాచారులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఇటీవలనే బెల్లంపల్లి బస్తీలో మిషన్ భగీరథ పథకం పైపులైన్ లీకై నీరంతా వరదలా రోడ్డుపై పారిన సంగతి తెలిసిందే. సరిగ్గా అదే తీరుగా అశోక్‌నగర్ రోడ్డు మార్గంలో పైపులైన్ లీకై ఇళ్లకు సరఫరా కావాల్సిన నీరు రోడ్డుపై స్థిరంగా నిలిచిపోవడం మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపానికి అద్దం పడుతోంది. వెంటనే అధికారులు స్పందించి మరమ్మతు చేయించి నీటి వృథాను నివారించాలని పుర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పాఠశాల భవనానికి మహర్దశ

• నిధులు మంజూరు

లక్సెట్టిపేట: ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న పట్టణ ఉన్నత పాఠశాల, కళాశాల భవనం నూతన పక్కా భవనానికి సీఎస్‌ఆర్ నిధులు రూ.2 కోట్లు, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.3.80కోట్లు నిధులు మంజూరు కావడంతో పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మౌలిక వసతులు, ఆధునిక పద్ధతుల్లో భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ఇటీవల పనులు ప్రారంభించారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండో అంతస్తు, ఇంటర్నల్ ఎలక్ట్రిషియన్, ఇంటర్నల్ వాటర్ సప్లై, ఆర్వో వాటర్ సౌకర్యం, తరగతి గదులు, ల్యాబ్‌లు అధ్యాపకులకు గదులు, ఆధునిక టాయిలెట్స్‌లతో భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇటీవల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు పనులను పరిశీలించి నాణ్యతగా నిర్మించాలని అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్ త్వరగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అకాడమిక్ సంవత్సరానికి భవనం ప్రారంభం అయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే(ఫైల్)

సంతోషంగా ఉంది..



భవనం మంజూరు కావడంతో చాలా సంతోషంగా ఉంది. శిథిలావస్థలో ఉన్న భవనంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యాభ్యాసం చేశారు. ఇన్ని సంవత్సరాలకు భవనానికి మహర్దశ లభించింది. పనులను వేగవంతంగా నాణ్యతతో నిర్మించి త్వరగా ముగించి విద్యార్థులకు అందించాలని కోరుతున్నాం.

- శైలజ, ప్రిన్సిపాల్ లక్సెట్టిపేట